# X పెరిమెంటు




'అందము' అనేమాట జగన్నాథం నోటినుంచి రాదు. అందాన్ని చూస్తే అతనికి ఏవగింపు. అందమయిన వస్తువునుగాని, అందమయిన మనుషుల్నిగాని అతను అందరిలోను చూడడు. ఎవరూ లేకుండాజేసి తెగచూస్తాడు. చూసిచూసి న్యూనతలో మనస్సును ముంచి ఊపిరి సలపకుండా చేసుకుంటాడు.

అందాన్ని చూసినప్పుడు అతనిమనసు కుత కుత లాడిపోతుంది. లోలోపల కుమిలి పోతాడు. తనని తాను తిట్టుకుంటాడు. అసహ్యించు కుంటాడు. హింసించు కుంటాడు.

అందు కు కారణం ? అతను అనాకారి. ప్రపంచ అనాకారుల పోటీలో మొదటిగా రాతగ్గ యోగ్యతలు అతని కున్నాయి. ఆ విషయం అతనికి ఆలశ్యంగా తెలిసింది. చేతులుకాలిన తరువాత విచారిస్తున్నాడు.

తాను మరీ అంత కురూపిగా వుంటాడని పెళ్ళయేవరకు జగన్నాథానికి తెలియలేదు. తెలుసుకోడానికి అవకాశం రాలేదు. అందుకే అప్సరసల అందాన్ని తలదన్నిన అందగత్తె ఊర్వశిని పెళ్ళి చేసుకోగలిగాడు

ఊర్వశిని పెళ్ళి చేసుకున్నాక తెలిసింది తనది వట్టి, గొరిల్లా స్వరూపమని

అందం తక్కువయినా నేనూ మనుషుల్లో ఒకడిని అనుకొనేవాడు పెళ్ళవక ముందు అదే సంతృప్తితో సంసార జంఝాటంలో పడ్డాడు

పెళ్ళి చేసుకున్న అందరి మనుషుల్లో

లానే తనుకూడా ఊర్వసిని వెంటేసుకుని హనీమూన్‌కి వెళ్ళాడు షికార్లు కొట్టాడు హనీమూన్ ట్రిప్ రెండ్రోజులూ అతని జీవితానికి రెండు పరీక్షాదినాలుగా తయారయాయి

'కాకి ముక్కుకి దొండపండు'
'పండు వెన్నెలకి పెంట కుప్ప'
'పన్నీరు. బురద గుంట'
'పన్నెల విసనకర్ర.. మాసిన చింకిగుడ్డ'

లాంటి ఛలోక్తులకి అతని ఉత్సాహం దిగజారి పోయింది జీవితమే నీరు కారి పోయింది !

అంతే, హనీమూన్ ట్రిప్ కాన్సిల్.

ఊర్వసి తల దువ్వుకుంటున్న అద్దంలో దొంగచాటుగా తన ముఖం చూసుకున్నాడు జగన్నాథం

లోకులు కాకులెందు కయ్యారు ? అని ప్రశ్నించుకున్నాడు

ఊర్వసి నిజంగా ఊర్వసే

ఊర్వసి చెక్కిళ్ళు అద్దంలానే మెరుస్తున్నాయి. తనవి అరిగి నలిగిన గరుక్కాయితంలా వున్నాయి పచ్చని ఊర్వసి ముఖం చిదిమి దీపం పెట్టేట్టుగా వుంది నల్లని ముఖంమీద అతి నల్లని స్ఫోటకం మచ్చలతో గంట్లు పడి వికృతంగా వుంది తనది ఊర్వసి కండ్లు గండుమీనులయితే, తనవి లోతయిన నూతులు ఇలా

ఏ క్షణంలో చూసినా విలక్షణంగా తోచే తనముఖం, అవయవాలూ తీరూ తెన్నూ లేక అష్ట వంకర్లుగా కనిపించాయి

'ఛీ ' అని అనుకుని, అదే గట్టిగా అనేశాడు.

అది విన్న ఊర్వసి అతన్ని బుజ్జగించింది. కాని, జగన్నాథం సమాధాన పడలేదు.

మర్నాడు షికార్లు బంద్

అప్పటి నుంచి ఊర్వసితో సరాచికాలు బంద్

ఆమెవంక చూడడమే మానేశాడు.

ఆమె కనిపిస్తేచాలు, అగ్గిమీద గుగ్గిలంలా భగ్గుమనేవాడు

'నన్నెందుకలా అసహ్యించుకుంటారు ? మీకు దూర దూరంగా వుండి నేను భరించగలనా ? నన్నలా చూడకండి .. అన్యథా తలంచకండి ... మీకు తెలియదు... నేను మిమ్మల్నెంతగా ప్రేమిస్తున్నానో ? నన్ను దగ్గరకు తీసుకోండి...'

అంటుంది ఊర్వసి.

'అంతా అబద్ధం...నేను శుద్ధ అనాకారిని . నువ్వు నన్ను ప్రేమించడంలేదు. నా డబ్బును ప్రేమిస్తున్నావు నా మేడల్ని ప్రేమిస్తున్నావు నా కార్లని ప్రేమిస్తున్నావు. నా ఐశ్వర్యాన్ని ప్రేమిస్తున్నావు.'

అంటాడు జగన్నాథం రెచ్చిపోయి కోపంతో.

ఊర్వసి ఏడుస్తుంది.

'కాదు., నా కవేమీ అక్కర్లేదు నేను వాటిని కోరుకోవడంలేదు. మిమ్మల్నే



మనసారా ప్రేమిస్తున్నాను. నన్ను కనికరించండి...' అంటుంది.

అని వూరుకోదు. అతన్ని తనతో అయిక్యం చేసుకుంటుంది

ఆక్షణంలో ఊర్వసి చేతల్నిబట్టి మాటల్ని కూడా నమ్ముతాడు జగన్నాథం

అది క్షణికం.

తర్వాతది మామూలుపాటే...

'నేను కురూపిని...చవటని.. దద్దమ్మని ..వాజెమ్మని. నువ్వు...ఊర్వసివి... రంభవి.. నన్ను ప్రేమించడంలేదు అసలు. నన్నెందుకు ప్రేమిస్తావు...ఎలా ప్రేమిస్తావు. ?'

అనుకుంటాడు. అంటాడు.

మున్నయిమూడు పువ్వులూ ఆరుకాయలుగా [illegible]పిన వారి దాంపత్య జీవితం అలా ముళ్ళ మీద నడవడం ప్రారంభించింది.

జగన్నాథం మనశ్శాంతిని కోల్పోయాడు. పిరికివాడుగా తయారయ్యాడు. ఇల్లు కదిలితేచాలు అందరూ తననే చూస్తున్నారని, వేలెత్తి చూపుతున్నారని భయపడేవాడు తెలిసినవాళ్ళూ తెలియనివాళ్ళూ ముఖంమీద నవ్వి, వెనుక ఎగతాళి చెయ్యడం కనిపెట్టక పోయేటంత తెలివితక్కువవాడు కాడతను.

అతని మానసిక పరితాపం మనుషుల్లోకి వెళ్ళగానే భయపెట్టేది. పెళ్ళామంటే చిరాకు పుట్టుకొచ్చింది. జీవితాన్ని అసహ్యించుకోవడం ప్రారంభించాడు.

జీవితంలో ఊర్వసి ప్రవేశించి అతనికి నిద్ర లేకుండా చేసింది మనస్సుకి శాంతి లేకుండా చేసింది. నిత్యకార్యకలాపాలదారికి అడ్డుగా కూర్చుని పిరికిమందు నూరిపోస్తోంది.

కలత నిదురలో జగన్నాథానికి ఒక మంచి ఆలోచన తట్టింది.

ప్రాణ స్నేహితుడు బెనర్జీకి ఫోన్ చేశాడు.

బెల్లం వాసనగన్న చీమలా పరుగెత్తుకొచ్చేశాడు బెనర్జీ.

బెనర్జీని ఒక గదిలోకి తీసుకువెళ్ళి తలుపులు బిగించి తన మనోవేదనంతా అతని ముందుంచాడు జగన్నాథం

నాలాంటి వికార స్వరూపాన్ని ఒక ఊర్వసి హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నానంటే నమ్మే మాటేనా ?' అన్నాడు.

'నమ్మొచ్చును...' అన్నాడు వికారంగా వుండే జగన్నాథం ముఖంలోకి చూడలేక బెనర్జీ.

'నేను నమ్మను. నువ్వూ అబద్ధమాడుతున్నావు' అన్నాడు జగన్నాథం అసహనంతో.

బెనర్జీ జగన్నాథానికి నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు. .

'పెళ్ళయిన తర్వాత భర్త అందగాడయినా, వికారుడయినా భార్య భరించక తప్పదు. భర్తలో కొన్ని లక్షణాలు భార్యకి ఎంతో ఆసక్తిదాయకంగా తోస్తాయి. అవి ఆమెకు

వచ్చుతాయి. అవే భార్య భర్తని ప్రేమించేలా చేస్తాయి ఒక్కడ అందమొక్కటే ప్రధానం కాదు భర్త అందగాడే కానక్కరలేదు భర్తలో వున్న ఆ కొన్ని లక్షణాలే అందగాడుగా భార్యకి తోపింప జేస్తాయి లేనిపోని అనుమానాలతో నువ్వు మనసుని పాడుచేసుకుంటున్నావు ఇంత చిన్న విషయానికి నువ్వింతగా క్రుంగిపోవడం ఏమీ బాగోలేదు ఈ మాటలు నాతో అనడానికి నీకు నోరెలా వచ్చిందసలు ?'

అంటూ సయ్కాలజీని వంట పట్టించుకున్న నోటితో మెత్తగా మందలించాడు బెనర్జీ.

బెనర్జీ మాటలు జగన్నాథాన్ని కొంత ఉపశమింప జేశాయి ఆ సంతృప్తి అతనిని ఆరోజుకి మాత్రమే కాస్త నిద్ర పోనిస్తుంది!

బెనర్జీకంటె లోతుకుపోయి ఆలోచించిన జగన్నాథం తన నిశ్చయాన్ని అతని ముందుంచాడు

ఆశ్చర్య పోయాడు బెనర్జీ

'నువ్వు నా స్నేహితుడివి నేను రాత్రింబవళ్ళు ఎంతగా పరితపించి పోతున్నానో నీకు చెప్పాను—ఇది కేవలం ఒక ఎక్స్‌పెరిమెంట్ ఈ ప్రయోగాన్ని నువ్వు అమలు జరపాలి పరీక్షించక తప్పదు. ఇవి చేతులుకావు ... ' అని బ్రతిమాలాడు జగన్నాథం

'లేదు నేనలా నటించలేను ఊర్వశి ని భార్య నువు నాప్రాణ మిత్రుడివి నీ భార్య దగ్గర నేను అనుచితంగా ప్రవర్తించలేను నన్ను మన్నించు ' అన్నాడు బెనర్జీ

'ఇది కేవలం ఎక్స్‌పెరిమెంట్ ప్రయత్నిస్తేనే నాకు మనశ్శాంతి లభిస్తుంది ప్రయోగం ఫెయిలయితే మరో మార్గం ఆలోచించుకుంటాను ఈ మానసిక ఆవేదనని ఇక భరించుకోలేను మరుగుతున్న హృదయాన్ని చల్లబరచగలవాడవు నీవొక్కడివే పెళ్ళి మూడురోజుల ముచ్చట మాత్రమే కాదు జీవితకాలం నేను ఆమెతో కలిసిమెలసి వుండాలి ఒకరి నొకరు అనుమానిస్తున్నప్పుడు సంసారమెలా సాగుతుంది? నువ్వే ఆలోచించు తుదిసారిగా ప్రార్థిస్తున్నాను.'

అని ప్రాధేయపడ్డాడు జగన్నాథం. బెనర్జీ రాజీకిరాక తప్పలేదు

* * *

'నువ్వు ఊర్వశివి. జగదేక సుందరివి ప్రపంచ సుందరీ మణులలో ఎన్నదగినదానివి అటువంటి నువ్వు వాడితో ఏం సుఖపడగలవు చెప్పు ? నీ యవ్వనాన్ని ఇలా అడవికాచిన వెన్నెలలా ఎందుకు పాడుచేసుకుంటావు ? నీకు తోడు నేనున్నాను. నాతో నీకు కావలసిన వన్నీ లభిస్తాయి నన్ను నమ్ము నా కోరిక తీర్చు '

'ఛీ దుర్మార్గుడా. ! ఫో అవతలికి నా భర్తకి మిత్రుడిగా నటించి—ఆయనకి నాకు ఎడబాటు కల్పించుదామని చూస్తున్నావా ? దూరంగా వుండు ... దగ్గరకి వచ్చావంటే మాట దక్కదు '

'నువ్వు తెచ్చిపెట్టుకున్న గంభీరంతో మాట్లాడుతున్నావు. నాకుతెలుసు లేని సంతృప్తిని అనుభవిస్తున్నట్టు నటిస్తూ మాటలాడు తున్నావు వాడు, జగన్నాథం పట్టి కురూపి నీకు తగినవాడు కాదు . నీకు కావలసిన డబ్బు వాడి దగ్గర దొరుకుతుంది నీకు కావలసిన ఆనందం నాదగ్గర దొరుకుతుంది అదృష్టం తనకి తానుగా వరించి వస్తే కాలదన్నకు. అవకాశం చెయిజారిపోయాక విచారించి లాభంలేదు. రా. స్వర్గ సుఖాలు అనుభవించుదాం రా. '




'ఛీ నోర్ముయ్యి మళ్ళీ ఆమాట అన్నావంటే పేగులు తోడేస్తాను నా సంగతి నీకు తెలియదు ఆయన ఎలాంటి వారయితే నీకేం? నాకు లేనిబాధ నీ కెందుకు? ఆయన నా భర్త నా కాయనే ఆరాధ్య దయివం ఆయన నన్ను ప్రేమిస్తున్న దానికంటే నేను ఆయన్ని అధికంగా ప్రేమిస్తున్నాను ఇప్పుడయినా తెలుసుకున్నావు గనక ముందు గది దాటు. ఆశలతో నన్ను ఆకట్టుకోవాలని ప్రయత్నించకు. నా కోపం మితిమీరక ముందే ఈ గడపదాటి వెళ్ళిపో ఫో .'

'అహహ్హాహ్హా..'

'ఎందుకు నవ్వుతావ్ ?'

'నవ్వుతావా .. ఇంకా నవ్వుతావా ? ఎందుకీ నటన . ? నీ నటన నేను కనిపెట్టలేననా? ఈ ఆస్తికోసం . ఈ సంపదకోసం జగన్నాథాన్ని ప్రేమిస్తున్నట్టు నటిస్తున్నావని నాకు తెలియదనుకున్నావా? ఎందుకు అనవసరంగా బొంకుతావు? వాడితో ఏమి సుఖపడగలవో, ఏమి సుఖపడగలుగుతున్నావో నేను గ్రహించలేననుకున్నావా ? వాడు పట్టి వెర్రిబాగులవాడు. వాడిని వంచించడం చాలా తేలిక. నువు చాలా తెలివయినదానివి. కోటలో పాగా వేయడానికి మంచి ఎత్తు ఎత్తావు. ఆ నిక్రుష్టుడితో నువ్వు '

'మళ్ళీ ఆ మాట అనకు నేను భరించలేను నన్ను అనవసరంగా రెచ్చగొట్టకు. '

'అంటాను ఇంకా అంటాను ఊర్వశి, నువ్వెక్కడా? వాడెక్కడ? నక్కకీ నాగలోకానికి ఉన్నంత దూరం—రా .దగ్గరికి రా. '

ఫెడేలు మన్న చప్పుడు విన్నాడు జగన్నాథం బెనర్జీ దవడ పేలిపోయి వుంటుంది ప్చ్ పాపం బయటికిరాగానే క్షమాపణలు చెప్పుకోవాలి అనుకున్నాడు.

'దుర్మార్గుడా ఆయన ఇంటిలో లేకుండా చూసి నా మీద అత్యాచారం జరపడానికి వచ్చావా? నీ కెన్ని గుండెలున్నాయి? ఇదిగో రివాల్వర్ ... అడుగు ముందుకు వేశావంటే నిన్ను కాల్చి నన్ను నేను కాల్చేసుకుంటాను. వచ్చే

## తలనొప్పిగా వుందా?

కాస్పిన్ మీకు వెంటనే ఉపశమన మిస్తుంది




# కాస్పిన్

మీకు తలనొప్పిగా వుంటే మీరు దిగాలుగా, చిరాకుగా, పనిమీద శ్రద్ధ లేకుండా వుంటారు కాస్పిన్ వెంటనే మీ తలనొప్పి, అలసట తొలగించును మీరు ఉత్సాహంగా, పనిచేయ తయారుగా వుండగలరు ఇది పడిశమునకు, శరీర నొప్పులకు, పంటి నొప్పికి, చలిజ్వరానికి చాలా మంచిది. కాస్పిన్ మీ వద్ద యెప్పుడూ వుంచుకోండి.

బెంగాల్ కెమికల్

కలకత్తా * బొంబాయి * కాన్పూరు * ఢిల్లీ



ఓం! శ్రీ! పత్!



## సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

# 'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట! (నరముల సంబంధము) చేతి వ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము లందు వల్లపు వుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు పొట్టవడుట చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 11/- తపాలా ఖర్చు రు. 2-50

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు 5/- తపాలా ఖర్చు రు 2/-

సిద్ధ డాక్టర్

## కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ PO, (N.A Dt.)


# Xపెరిమెంటు

జన్మలో కూడా ఆయనే నా భర్త అవాలని భగవంతుని ప్రార్థిస్తూ కాలం చేసుకుంటాను ఇప్పుడయినా అర్థం చేసుకో. వెళ్ళిపో ఊం కదులు.'

'ఆగాగు... వెళ్ళిపోతున్నాను వెళ్ళిపోతున్నాను. ఆ రివాల్వర్ సొరుగులో దాచెయ్. ఇదో వెళ్ళిపోతున్నాను నువ్వు మహా సాధ్వివి. నిన్ను వంచింపదలిచాను. నాకు శిక్షలేదు నన్నుక్షమించండమ్మా. మీ పాదాలు పట్టుకుంటాను. మీ కంటికి కనిపించనంతదూరంగా వెళ్ళిపోతాను నా మొఖం మళ్ళీ మీకు చూపించను నన్ను క్షమించండమ్మా ... నన్ను.. క్షమించండి...'

తలుపు దభేలుమన్న తరవాత బలమయిన అడుగుల చప్పుడు విని బెనర్జీని కలుసుకోడానికి పరుగెత్తుకు వెళ్ళాడు జగన్నాథం.

'నువ్వు వెళ్ళిపోవద్దు బెనర్జీ. నా కల్లోల జీవితానికి శాంతిని ప్రసాదించావు. నిన్ను నేను దూరం చేసుకోలేను నన్ను క్షమించు ప్లీజ్ '

'జగన్నాథం ... నీ ఎక్స్‌పెరిమెంటు ఫలించింది నువ్వు సుఖంగా వుండు . అదే నాకు కావలసింది ఆ మహాసాధ్విని మళ్ళీ ఏ ముఖం పెట్టుకు చూడగల్గుతాను?' అన్నాడు కన్నీళ్ళు తుడుచుకుంటూ బెనర్జీ.

జగన్నాథం బ్రతిమాలి అతన్ని కుదుటపరిచాడు

జగన్నాథంలో అనుమానపిశాచం తొలగిపోయింది ఇప్పుడు ఎవరినీ లెక్కచెయ్యని మనిషిగా, మనోనిబ్బరంతో మసలగలుగుతున్నాడు

బెనర్జీ జగన్నాథం యింటికి వస్తూ పోతూనే వున్నాడు జగన్నాథం సీతావేలినుండి ఊర్వశినుంచి అమరసవుఖ్యాలని అందుకుంటూనే వున్నాడు !

జగన్నాథం అనాకారి మాత్రమే కాదు... అమాయకుడు కూడాను ! ●

(ఆంధ్రసచిత్రవారపత్రికలో శ్రీ 'ఆర్' ఉత్తరం చదివాక.)